మంగళవారం, ఏప్రిల్ 2, 2024
4 PM
నినాదం
Smart Edition

# కాళేశ్వరం దోషులెవరో తేల్చండి..

## విచారణ కమిటీ ఛైర్మన్ ఘోష్‌ను కలిసేందుకు కోల్‌కతాకు ఇరిగేషన్ అధికారులు..

- బీఆర్‌కేఆర్ భవన్‌లో విచారణ కార్యాలయం ఏర్పాటు..
- జూన్ 30 లోపు నివేదిక
- బ్యారేజీలు దెబ్బ తినడానికి కారణాలను తేల్చాలి.
- గడువు కన్నా ముందే బ్యాంకు గ్యారెంటీ లను విడుదల
- ఖజానాపై పడిన ఆర్థిక భారం, ఏజెన్సీల పాత్రను నిగ్గు తేల్చాలి

హైదరాబాద్ కాళేశ్వరం ప్రాజెక్టు లోని బ్యారేజీల నిర్మాణ లోపాలు, అవకతవకలపై విచారణ జరిపి, బాధ్యులను గుర్తించాలని జ్యుడిషియల్ విచారణ కమిటీని కోరేందుకు ప్రభుత్వం సమాయత్తమైంది. ఈ మేరకు మంగళవారం కోల్‌కతాలో కమిటీ ఛైర్మన్ అయిన జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ ను నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా నేతృత్వం లోని అధికారుల బృందం కలవనుంది. ఇప్పటికే రాహుల్ బొజ్జాతో పాటు ఈఎన్‌సీ (ఓఅండ్ఎం) బి. నాగేంద్ర రావు, డిప్యూటీ ఈఎన్‌సీ (పీఅండ్ఎం) కె. శ్రీనివాస్ కోల్‌కతాకు చేరుకున్నారు. మంగళవారం అపాయింట్‌మెంట్ ఉండటంతో ఆయన్ను కలిసి, టీవోఆర్ అందించి, కేసును వివరించనున్నారు. ఈ నేపథ్యంలోనే ఇక్కడి బూర్గుల రామకృష్ణారావు భవన్ (బీఆర్‌కేఆర్) లో విచారణ కమిటీ కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేశారు. మొత్తం ఏడు అంశాల ఆధారంగా విచారణ జరిపి, దోషులెవరో గుర్తించి, జూన్ 30 లోపు నివేదిక అందించాలని ఛైర్మన్ అయిన జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ ఘోష్ ను అధికారులు కోరనున్నారు.

### ఆ ఏడు అంశాలేంటంటే..

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంతో పాటు ప్లానింగ్, డిజైనింగ్‌లో లోపాలు, అవకతవకలు, నిర్లక్ష్యంపై విచారణ చేపట్టాలి.కాంట్రాక్టర్లకు పని అప్పగింత, పనుల అమలు తీరు, అవకతవకలు, ఆర్థిక క్రమశిక్షణ పాటించకుండా కాంట్రాక్టర్లకు పనుల అప్పగింతకు కారకులను గుర్తించాలి.3 బ్యారేజీల్లో ఆపరేషన్ మెయింటెనెన్స్‌లో నిర్లక్ష్యానికి బాధ్యులైన వారితో పాటు బ్యారేజీలు దెబ్బ తినడానికి గల కారణాలను తేల్చాలి.క్వాలిటీ కంట్రోల్, పర్యవేక్షణ కోణంలో నిర్లక్ష్యం, కాంట్రాక్టర్లు/ఏజెన్సీలు, శాఖ లోని అధికారుల తప్పిదాలపై విచారణ జరపాలి.నిబంధనలకు విరుద్ధంగా పనులు పూర్తి చేయడానికి పొడిగింపులు (ఎక్స్‌టెన్షన్ ఆఫ్ టైమ్-ఈవోటీ), పనులు పూర్తయినట్లు కాంట్రాక్టర్లకు సర్టిఫికెట్లు ఇవ్వడం, గడువు కన్నా ముందే బ్యాంకు గ్యారెంటీ లను విడుదల చేయడం, కాంట్రాక్టర్లకు అనుకూలంగా వ్యవహరించడం వంటి అంశాల్లో బాధ్యులైన అధికారులను గుర్తించాలి.కోరిన అన్ని అంశాల్లో బాధ్యులను గుర్తించడం, దానివల్ల ఖజానాపై పడిన ఆర్థిక భారం, ఆర్థిక నష్టాలు, ఏజెన్సీల పాత్రను నిగ్గు తేల్చాలి.ఇంకా ఇతర ఏమైనా అంశాలు ప్రభుత్వం సిఫారసు చేస్తే.. వాటిపై విచారణ చేయాలి..



# కుట్రకు తెరదీసిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు



- 6న ఏఐసీసీ భారీ బహిరంగ సభకు ప్లాన్
- 6 గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు

రంగారెడ్డి: తుక్కుగూడలో ఈనెల 6వ తేదీన ఏఐసీసీ భారీ బహిరంగ సభకు ప్లాన్ చేసిందని.. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ హాజరుకానున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మంగళవారం నాడు తుక్కుగూడ సభా ప్రాంగణాన్ని సీఎం రేవంత్‌రెడ్డితోపాటు చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి పరిశీలించారు.

సభ ఏర్పాట్లు, ఇతర అంశాలపై నిర్వాహకులకు సీఎం రేవంత్ పలు సూచనలు చేశారు. సీఎం రేవంత్ మాట్లాడుతూ... కాంగ్రెస్‌కు తెలంగాణ కంచుకోట అని నిరూపిస్తామన్నారు. తుక్కుగూడ సభలో ఏఐసీసీ మ్యానిఫెస్టో విడుదల చేస్తుందని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే...రాష్ట్రానికి జరిగే మేలును ఈ సభ ద్వారా తెలియజేస్తామని చెప్పారు. ఈ సభలో మహిళలకు ప్రత్యేక సీట్లు ఏర్పాటు చేస్తామన్నారు. సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీలను తెలంగాణలో ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు.

# వెంటాడుతున్న అరెస్టులు!



హైదరాబాద్: కల్వకుంట్ల కుటుంబంలో ఇటీవల ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరొకరు అరెస్ట్ అయ్యారు. మాజీ సీఎం కేసీఆర్ సోదరుడి కుమారుడు కల్వకుంట్ల తేజేశ్వర్ రావు అలియాస్ కన్న రావును ఆదిభట్ల పోలీసులు అరెస్ట్ చేశారు. మరికాసేపట్లో ఆయనను పోలీసులు రిమాండ్ చేయనున్నారు. హై కోర్టులో కన్నారావు బెయిల్ రిజెక్ట్ అయ్యింది. రెండు సార్లు ముందస్తు బెయిల్ కోసం కన్నా రావు ప్రయత్నం చేశాడు.

02

ఫోన్ ట్యాపింగ్‌లో అసలు

## సూత్రధారులు ఎవరు?

02

# 'కొండా సురేఖపై కోర్టుకు వెళ్తా'..

## ఫోన్ ట్యాపింగ్‌పై కేటీఆర్ రియాక్షన్


**హైదరాబాద్, ఏప్రిల్ 2:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ఆ దేశాలతోనే తమ ఫోన్‌లను ట్యాపింగ్ చేశారంటూ ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో సంచలనం రేపుతున్నాయి. ఫోన్ ట్యాపింగ్ వార్తలపై కేటీఆర్ స్పందిస్తూ కాంగ్రెస్ నేతలు, మంత్రిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అవసరమైతే కోర్టుకు వెళ్తానంటూ హెచ్చరించారు. "నాపై ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు చేసిన ఇద్దరు కాంగ్రెస్ నేతలు, మంత్రి కొండా సురేఖ పై కోర్టుకు వెళ్తా.. న్యాయపరంగా నాపై చేస్తున్న అబద్ధపు ఆరోపణలు ఎదుర్కొంటా" అని తెలిపారు.

నిరాధారమైన, మతిలేని ఆరోపణలు చేసిన ఇద్దరు కాంగ్రెస్ నేతలు మంత్రి కొండా సురేఖ, కేకే మహేందర్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో లీగల్ నోటీసులు.. పరువు నష్టం దావాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. వాస్తవాలను సరి చూసుకోకుండా... ఇలాంటి వార్తలను ప్రచురించే మీడియా సంస్థలకు కూడా లీగల్ నోటీసులు పంపిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.



### ఇదీ సంగతి...

కాగా.. రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కేసు ఎంతటి దుమారాన్ని రేపుతుందో అందరికీ తెలిసిందే. ఈ కేసులో తవ్వే కొద్దే అనేక సంచనల విషయాలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. ఇప్పటికే ఈ కేసులో ఎస్ఐబీ డీఎస్పీ ప్రణీత్‌రావు, మరో ఇద్దరు పోలీసు ఉన్నతాధికారులు భుజంగరావు, తిరుపతన్నను అరెస్ట్ అయ్యారు. అలాగే ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు ఏ1 నిందితుడిగా ఉన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభాకర్‌పై కేసు నమోదైన వెంటనే ఆయన అమెరికా వెళ్లిపోయారు. ప్రభాకర్ ఆదేశాల మేరకే హార్డ్ డిస్కులను ప్రణీత్‌రావు ధ్వంసం చేసినట్లు విచారణలో నిర్ధారణ అయ్యింది. ప్రస్తుతం వాటిని రికవరీ చేసిన పోలీసులు.. డిస్కుల నుంచి సమాచారాన్ని రిట్రీవ్ చేసే పనిలో పడ్డారు.



# దొంగలు పడ్డ ఆర్నెళ్లకు..

## విద్యుత్ వైఫల్యమే పంట నష్టానికి కారణం

- ఎకరాకు 25 వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్
- ఎలక్షన్ కోడ్ ఉందని ఉత్తమ్ చావు కబురు చల్లగా ..
- కూడవెల్లి వాగులోకి తక్షణమే నీళ్ళు విడుదల చేయాలి
- రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి
- దాదాపు 200 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు
- ఎలాంటి చర్చకైనా సిద్ధం...
- మాజీ మంత్రి హరీశ్‌రావు

02

సిద్దిపేట, ఏప్రిల్ 2: కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వ నీటి నిర్వహణ, విద్యుత్ వైఫల్యమే పంట నష్టానికి కారణమని ఆరోపించారు. మంగళవారం రాష్ట్రంలో ఎండిన పంట లకు ఎకరాకు 25 వేలు నష్టపరిహారం, పంటలకు నీళ్ళు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్‌కు హరీశ్‌రావు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కరువును నివారించే ప్రయత్నాలు ప్రభుత్వం చేయడం లేదని విమర్శించారు.





# సికింద్రాబాద్ ఎంపీగా దానంను గెలిపించడమే మా బాధ్యత

రంగారెడ్డి, ఏప్రిల్ 2: తుక్కుగూడలో ఈనెల 6న బహిరంగ సభకు కాంగ్రెస్ సన్నాహాలు చేపట్టింది. ఇందులో భాగంగా మంగళవారం తుక్కుగూడలోని రాజీవ్ గాంధీ సభా ప్రాంగణాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలు, మంత్రులు పరిశీలించారు.
అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. తుక్కుగూడలో బహిరంగ సభ ఏర్పాట్లపై సమావేశం అయ్యామని.. 10 లక్షల మందిని బహిరంగ సభకు తరలిస్తామని తెలిపారు. సికింద్రాబాద్ ఎంపీగా నాగేందర్‌ను గెలిపించడమే తమ బాధ్యత అని చెప్పుకొచ్చారు. 8న నాంపల్లిలో ఫిరోజ్ ఖాన్ ఆధ్వర్యంలో మరోసారి మీటింగ్ ఉంటుందన్నారు. బూత్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని.. భువనగిరి, నల్లగొండ ఖచ్చితంగా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. సికింద్రాబాద్‌లో నాగేందర్‌ను కూడా గెలిపిస్తామన్నారు.

# మందికి పుట్టిన బిడ్డలు

## మా బిడ్డలే అని చెప్పుకునే బాపతి రేవంత్ : కేటీఆర్



మేడ్చల్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. మందికి పుట్టిన బిడ్డలు మా బిడ్డలే అని చెప్పుకునే బాపతి రేవంత్ రెడ్డి అని కేటీఆర్ పేర్కొన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మల్కాజ్‌గిరి పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

02

## సంగారెడ్డి పోలీసుస్టేషన్‌లో రఘునందన్ రావుపై కేసు



సంగారెడ్డి : మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు , మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బీజేపీ నాయకుడు రఘునందన్ రావు( పై సంగారెడ్డి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు అయింది. మోడల్ కోడ్ ఆఫ్ కండక్టు ఉల్లంఘన సహా అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# కల్వకుంట్ల కుటుంబాన్ని వెంటాడుతున్న అరెస్టులు!



కన్నారావుపై147, 148, 447, 427, 307, 436, 506, %తీ/ఃౖ%149 సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు.

**హైదరాబాద్:** కల్వకుంట్ల కుటుంబంలో ఇటీవల ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరొకరు అరెస్ట్ అయ్యారు. మాజీ సీఎం కేసీఆర్ సోదరుడి కుమారుడు కల్వకుంట్ల తేజేశ్వర్ రావు అలియాస్ కన్న రావును ఆదిభట్ల పోలీసులు అరెస్ట్ చేశారు. మరికాసేపట్లో ఆయనను పోలీసులు రిమాండ్ చేయనున్నారు. హై కోర్టులో కన్నారావు బెయిల్ రిజెక్ట్ అయ్యింది. రెండు సార్లు ముందస్తు బెయిల్ కోసం కన్నా రావు ప్రయత్నం చేశాడు. మనేగూడలో 2 ఎకరాల భూమి కబ్జాకు కన్నారావు అండ్ గ్యాంగ్ యత్నించింది. కన్నారావుతో పాటు 38 మందిపై కేసులు నమోదయ్యారు. కన్నారావు కోసం పోలీసులు లుక్ ఔట్ నోటీసులు జారీ చేశారు.

ఓ భూఆక్రమణ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కల్వకుంట్ల తేజేశ్వర్‌రావు అలియాస్ కన్నారావు సింగపూర్ పరారైనట్టు కొద్ది రోజుల క్రితం వార్తలొచ్చాయి. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం మన్నెగూడ పరిధి సర్వే నంబర్ 32లో ఉన్న 2.15ఎకరాలకు సంబంధించిన భూవివాదంపై ఓఎసఆర్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ శ్రీనివాస్ ఈ నెల 3న ఆదిభట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కల్వకుంట్ల కన్నారావు సహా 38 మందిపై పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కన్నారావు ప్రధాన అనుచరుడు డేనియల్ సహా ఎనిమిది మందిని ఇప్పటిదాకా రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో జక్కిడి సురేందర్‌రెడ్డి, జక్కిడి హరినాథ్, కల్వకుంట్ల తేజేశ్వర్‌రావు అలియాస్ కన్నారావు, శివ, డేనియెల్ ప్రధాన నిందితులుగా ఉన్నారు. వీళ్లలో నలుగురిని ఇప్పటికే రిమాండ్ చేశారు. అయితే, తనపై ఆదిభట్ల పోలీసుస్టేషన్‌లో నమోదైన కేసును కొట్టివేసేలా ఆదేశాలివ్వాలని కోరుతూ కన్నారావు ఇటీవల హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు ఆ పిటిషన్‌ను కొట్టేసింది. ఆ సమయంలో కన్నారావు పరారీలో ఉన్నారు. పోలీసుల అదుపులో ఉన్న డేనియల్ ఇచ్చిన సమాచారం ప్రకారం కన్నారావు సింగపూర్ పారిపోయినట్టు పోలీసులు గుర్తించారు. దీంతో కల్వకుంట్ల కన్నారావును పట్టుకునేందుకు అప్పటి నుంచి ప్రత్యేక పోలీసు బృందాలు గాలిస్తున్నాయి. ఎట్టకేలకు ఆయనను పోలీసులు అరెస్ట్ చేశారు.

## బీట్యాక్స్ పేరుతో కాంగ్రెస్ వసూళ్లు: మహేశ్వర్ రెడ్డి



హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నదని బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. బిల్లుల క్లియరెన్స్ కోసం బీ ట్యాక్స్ వసూలు చేస్తున్నారు. బీ ట్యాక్స్ పేరుతో 8 నుంచి 9 శాతం కమీషన్ తీసుకుంటున్నారని విమర్శించారు. బీ ట్యాక్స్ అంటే భట్టి ట్యాక్స్ ఏమో నాకు తెలియదన్నారు. భూ కబ్జాలు చేసిన కేకే, రామ్మోహన్ కాంగ్రెస్‌లో చేరారు. హస్తం పార్టీలో చేరగానే వాళ్లు కడిగిన ముత్యాలు అయ్యారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని మండిపడ్డారు.

## ఫోన్ ట్యాపింగ్‌లో అసలు సూత్రధారులు ఎవరు?




న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: రాష్ట్రంలో సంచలనం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హనుమంతరావు స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్‌లో ఎవరెవరు ఉన్నారో తెలియాలన్నారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎవరెవరు ఏం మాట్లాడుతున్నారో రికార్డ్ చేసిందని ఆరోపించారు. ఇందులో ఇంకా చాలా అంశాలు బయటకు రావాలన్నారు. రాజకీయ నాయకులు, బిజినెస్ మ్యాన్‌ల ఫోన్లు ట్యాప్ చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో అసలు సూత్రధారులు ఎవరు అని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్‌లో ఇప్పటికే పలువురు అధికారులు అరెస్ట్ అయ్యారని కాంగ్రెస్ సీనియర్ నేత తెలిపారు. నయీం అనే గ్యాంగ్ స్టర్ గతంలో కోట్ల రూపాయలు, భూములు కాజేశారని... నయీం మరణం తర్వాత అక్కడ దొరికిన డబ్బులు ఏమయ్యాయని ప్రశ్నించారు. సిట్ అధికారిగా నాగిరెడ్డి ఉన్నారన్నారు. పేదల భూములు నయీం లాక్కున్నారని.. అవి ఏమయ్యాయని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి వీటిపై విచారణ జరిపితే ఆ భూములను పేద ప్రజలకు ఇవ్వొచ్చని సూచించారు. నయీం డబ్బులు ఏమయ్యాయో ఎవరు చెప్పలేదన్నారు. ఫోన్ ట్యాపింగ్‌ను ప్రభుత్వం ఎలా సీరియస్‌గా తీసుకుందో .. నయీం డబ్బులు, ఆస్తులు ఏమయాయ్యో విచారణ జరపాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డిని ఇటీవల కలిశానని.. ఖమ్మం లోక్‌సభ సీటు ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. రాజీవ్ గాంధీతో అక్కడే తిరిగానని గుర్తుచేశారు. ఖమ్మం టికెట్ తనకిస్తే మెజారిటీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా.. దానికి కట్టుబడి ఉంటానని వీహెచ్ స్పష్టం చేశారు.

## గంజాయి చాక్లెట్లు స్వాధీనం



హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లాలో గంజాయి చాక్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మొయినాబాద్ మండలం తోల్కట్టలో 92 గంజాయి చాక్లెట్లతో పాటు 580 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గంజాయి అమ్మినా, కొన్నా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు

## మనవరాలు కావేరితో అదానీ



న్యూఢిల్లీ: అదానీ గ్రూపు చైర్మెన్ గౌతమ్ అదానీ 14 నెలల మనవరాలు కావేరి ఫోటోను తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేశారు. కుమారుడు కరణ్ అదానీ, పారిది .. ఆ పాపకు తల్లితండ్రులు. అయితే గౌతమ్ అదానీ ఆ ఫోటోకు ఓ క్యాప్షన్ ఇచ్చారు. ఈ చిన్నారి కండ్లల్లో వెలుగులు చూస్తుంటే.. ప్రపంచంలో ఉన్న సంపద అంతా బోసిపోతుందని అన్నారు. ఇన్ ఆంకో కి చమక్ కే ఆగే దునియా కి సారి దౌలత్ పీకీ హై అంటూ పోస్టు చేశారు.
లండన్‌లో ఉన్న అదానీ గ్రీన్ ఎనర్జీ గ్యాలరీలోని సైన్స్ మ్యూజియంలో ఈ ఫోటో దిగారు.మనవరాలు కావేరిని ఎత్తుకున్న అదానీ .. చిరునవ్వులు చిందిస్తూ కనిపించారు. అదానీ భార్య, కావేరి పేరెంట్స్ కూడా ఆ సందర్భాన్ని ఎంజాయ్ చేశారు. జీవితంలో వత్తిడిని పోగొట్టేవాళ్లు అని చైర్మన్ అదానీ తన మనవరాళ్ల గురించి కామెంట్ చేశారు.
మనవరాళ్లతో టైం గడిపేందుకు ఇష్టపడుతానని, నా వత్తిడిని తగ్గించడంలో వాళ్లే కీలకమని, తనకు రెండు ప్రపంచాలు ఉన్నాయని, ఒకటి పని, రెండోది కుటుంబం అని గౌతమ్ అదానీ అన్నారు. తన కుటుంబమే తనకు బలమని ఆయన తెలిపారు.

# మందికి పుట్టిన బిడ్డలు మా బిడ్డలే అని చెప్పుకునే బాపతి



మేడ్చల్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. మందికి పుట్టిన బిడ్డలు మా బిడ్డలే అని చెప్పుకునే బాపతి రేవంత్ రెడ్డి అని కేటీఆర్ పేర్కొన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మల్కాజ్‌గిరి పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.
తూంకుంట నుంచి జేబీఎస్ వరకు, కండ్లకోయ నుంచి ప్యాట్నీ వరకు స్కైవే నిర్మిస్తామని, 100 ఎకరాలు రక్షణ భూములు ఇవ్వాలని ప్రధాని మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులను కలిస్తే లాభం లేకుండా పోయింది. చివరకు గతేడాది ఆగస్టులో తెలుగు అధికారి గిరిధర్‌ను.. నేను మంత్రిగా, సీఎస్ శాంతి కుమారి వెళ్లి కలిసి స్కైవేలపై చర్చించాం. ఆయన పుణ్యమా అని మొన్న ఆర్డర్ బయటకు వచ్చింది. ఆ ఆర్డర్ బీజేపీ, కాంగ్రెస్ వల్ల ఏం రాలేదు. మందికి పుట్టిన బిడ్డలు మా బిడ్డలే అని చెప్పుకునే బాపతి రేవంత్ రెడ్డి. ఎందుకంటే.. 100 రోజుల్లో స్కైవే నిర్మాణాలకు ఆర్డర్ నేనే తెచ్చాను అని రేవంత్ రెడ్డి చెప్పుకుంటుండు. చెప్పుకునేందుకు ఇజ్జత్ ఉండాలి. కనీసం ఆలోచన ఉండాలి. ఒక ఫైల్ రావాలంటే నెలలు పడుతుంది. ఆగస్టులో పని అయిపోయింది. ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఎన్నికల కోడ్ కారణంగా.. మొన్న ఆర్డర్ వచ్చింది. మీరు గెలుస్తరు అనుకోలేదు. మేం ఓడుతామని అనుకోలేదు. కానీ అదృష్టం బాగుండి రేవంత్ సీఎం అయ్యారు. కానీ పచ్చి అబద్దాలు ఆడుతున్నారు. నిన్న మొన్నటి దాకా బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అని ప్రచారం చేసిండు. కేంద్రంతో కేసీఆర్ పంచాయితీ పెట్టుకున్నాడు కాబట్టి స్కైవేలకు అనుమతి ఇవ్వలేదు.. నేను మంచిమాట చెబితే ఇచ్చారని రేవంత్ రెడ్డి డైలాగులు కొడుతున్నారు. కానీ వాస్తవం రేవంత్‌కు తెలుసు. కాగితం నీ చేతికొచ్చే వరకు నోటికొచ్చిన మాటలు మాట్లాడుతున్నావు అని రేవంత్‌పై కేటీఆర్ ధ్వజమెత్తారు.
మన గవర్నమెంట్‌లో ఒక లక్షా 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. కానీ చెప్పడంలో ఫెయిలయ్యాం. కానీ ఇవాళ రేవంత్ రెడ్డి ఎల్‌బీ స్టేడియంలో మీటింగ్ పెట్టి మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చానని చెప్పుకుంటుండు. మరి నువ్వు వచ్చిన తర్వాత ఎన్నినోటిఫికేషన్లు ఇచ్చావు.. ఎన్ని పరీక్షలు పెట్టావు. కేసీఆర్ హయాంలో 30 వేల ఉద్యోగాలు ఇస్తే.. వాటికి కాగితాలు ఇచ్చి నేనే ఇచ్చానని చెప్పుకుంటున్నావు. ఇలా ఇచ్చి మందికి పుట్టిన బిడ్డలు మా బిడ్డలే అని చెప్పుకుంటుకున్నావు. కాంగ్రెసోళ్లు పచ్చి మోసగాళ్లు.. రెండు లక్షల ఉద్యోగాలు ఒకే ఏడాదిలో ఇస్తానని చెప్పాడు. తెలంగాణ పిల్లలు చైతన్యవంతులు అమాయకులు కాదు.. 30 వేల ఉద్యోగాలు నీ ఖాతాలోకి వేసుకునే ప్రయత్నం చేస్తున్నావు. అది కేసీఆర్ ఖాతాలోకి వెళ్తుంది. మాటిచ్చిన ప్రకారం రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు.

# దొంగలు పడ్డ ఆర్నెళ్లకు కుక్కలు మొరిగినట్టుగా..



**సిద్దిపేట, ఏప్రిల్ 2:** కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వ నీటి నిర్వహణ, విద్యుత్ వైఫల్యమే పంట నష్టానికి కారణమని ఆరోపించారు. మంగళవారం రాష్ట్రంలో ఎండిన పంట లకు ఎకరాకు 25 వేలు నష్టపరిహారం, పంటలకు నీళ్ళు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్‌కు హరీశ్‌రావు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కరువును నివారించే ప్రయత్నాలు ప్రభుత్వం చేయ డం లేదని విమర్శించారు. దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లుగా ఉంది సర్కారు తీరు అంటూ విరుచుకు పడ్డారు. కేసీఆర్ పొలం బాట పట్టాకే సర్కారు పంటల విషయంలో కళ్ళు తెరిచిందన్నారు. బీఆర్ఎస్ పోరాటాల వల్ల రైతులకు కొంత ఊరట దక్కింద న్నారు. వడగళ్ళు, ఎండిన పంటలకు ఎకరాకు రూ.25 వేల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వంద రోజుల్లో చేస్తానన్న హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. ఎలక్షన్ కోడ్ ఉందని ఉత్తమ్ చావు కబురు చల్లగా చెప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను దగా చేసింది కాంగ్రెస్ అని.. వంద రోజుల తరువాతే కోడ్ వచ్చిందని బీఆర్ఎస్ నేత తెలిపారు.
పంటలకు ఇస్తామన్న బోనస్ యాసంగి పంటలకు ఇచ్చి కొనుగోలు చేయాల న్నారు. ఎకరాకు 15 వేలు రైతులకు, కౌలు రైతులకు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అడుగడుగునా రైతులకు కాంగ్రెస్ అన్యాయం చేసిందని ఆరోపించారు. ఇచ్చిన మాటకు కాంగ్రెస్ కట్టుబడి ఉండాలన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నా లేకున్నా తమది ఎప్పుడూ రైతు పక్షమే అని స్పష్టం చేశారు. రైతుల పక్షాన కేసీఆర్ మాట్లాడితే కాంగ్రెస్ నేతలు ముప్పేట దాడికి దిగుతున్నారన్నారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని.. కాంగ్రెస్ తెచ్చిందని వ్యాఖ్యలు చేశారు. కూడవెల్లి వాగులోకి తక్షణమే నీళ్ళు విడుదల చేయాలన్నారు. కేసీఆర్ హయాంలో ఒక్క ఎకరా ఎండలేదని.. కాంగ్రెస్ వచ్చాకే పంటలు ఎండుతున్నాయన్నారు. నీళ్ళు ఉండగా ఇవ్వకుండా పంటలు ఎండగడుతు న్నారని ఆరోపణలు గుప్పించారు. 24 గంటల్లో కూడవెల్లికి నీళ్ళు ఇవ్వకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని.. మల్ల న్నసాగర్‌ను ముట్టడిస్తా మని హెచ్చరిం చారు. భట్టి ఒట్టి మాటలు కట్టిపెట్టలని హితవుపలికారు. రైతులకు 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇవ్వాలన్నారు. తక్ష ణమే రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వా లని మాజీ మంత్రి డిమాండ్ చేశారు.
ఎలాంటి చర్చకైనా సిద్ధం...
ముఖ్యమంత్రి బోగస్ మాటలు మాట్లాడుతున్నారని.. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా బీఆర్ఎస్‌ను విమర్శించే హక్కు లేదన్నారు. దొడ్డిదా రిన అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీల అమలును విస్మరించిందన్నారు. కాంగ్రెస్ హామీల విషయంలో ఎలాంటి చర్చకైనా తాను సిద్ధమని సవాల్ విసిరా రు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎవరు వచ్చిన సరే అని అన్నారు. పంటలు ఎం డుతుంటే వికృతానందం పొందుతున్నది కాంగ్రెస్ అని అన్నారు. కాంగ్రెస్ వచ్చాక నీరు తగ్గి రైతుల్లో కన్నీళ్లు పెరిగా య్యా రు. దాదాపు 200 మంది రైతులు ఆత్మ హత్యలు చేసుకున్నారన్నారు. రైతుల ఆత్మహత్యలను కూడా జోకులు వేస్తున్నా రని మండిపడ్డారు. విపక్ష నాయకుల ఇళ్లలోకి వెళ్లి పార్టీలో చేర్చుకునే శ్రద్ధ రైతులకు నీళ్ళు ఇవ్వడంలో లేదన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం రాజకీయాలు మాని రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. "రైతులకు మేలు చేస్తే మేము అడ్డుకోం.. మీలాగా ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయం" అని హరీశ్ రావు పేర్కొన్నారు.

# కుట్రకు తెరదీసిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ రావడంతో పథకాలకు కొంత అం తరాయం కలిగిందని చెప్పారు. ఎన్నికల తర్వాత మిగతా హామీలను అమలు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.
**కేసీఆర్ పాపాలతోనే ఈ కరువు...**
పదేళ్ల తర్వాత అయినా మాజీ సీఎం కేసీఆర్ 'పొలం బాట' పట్టడం సంతోష మని చెప్పారు. బీఆర్ఎస్ అధికారం కోల్పోయినందుకు, కవిత జైలుకు పోయినందుకు కేసీఆర్‌ను చూస్తుంటే జాలి కలుగుతుందని అన్నారు. కేసీఆర్‌కు ఏ సీజన్ ఎప్పుడు వస్తుందో తెలియదా అని ప్రశ్నించారు. కేసీఆర్ పాపాలతోనే ఈ కరువు పరిస్థితులు వచ్చాయని ఎద్దే వా చేశారు. కేసీఆర్ పాపాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఖాతాలో రాయడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు వేయడానికి 10 నెలల సమయం తీసుకుందని చెప్పారు. 65 లక్షల రైతుల ఖాతాలో రైతుబంధు వేశామని.. మిగిలింది 4 లక్షల రైతులేనని ఎన్నికలు అయిపోగానే వీరికి కూడా వేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.
కేసీఆర్ మొన్నటి పర్యటనలో జనరేట ర్‌తో ప్రెస్‌మీట్ పెట్టి విద్యుత్ పోయిం దని తమ ప్రభుత్వంపై నిందలు వేశారని మండిపడ్డారు. తాము తలుచుకుం టే కేసీఆర్ బయటకు వెళ్లేవారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఖాతాలో రూ. 1500 కోట్లు ఉన్నాయని.. రైతులకు ఓ రూ.100 కోట్లు సహాయం చేయొచ్చు కదా అని చెప్పారు. ఎన్నికల కోసమే కేసీఆర్ రైతుల పేరిట కపట ప్రేమ చూపుతున్నారని విరుచుకుపడ్డారు.

ఢిల్లీ అందుకే వెళ్తున్నాం...

కేసీఆర్ న్యాయమైన సలహాలు, సూచన లు ఇస్తే అమలు చేస్తామని చెప్పారు. ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేశామని చెప్పారు. తాము ఢిల్లీ వెళ్లిన ప్రతీసారి తెలంగాణ హక్కులు సాధిస్తున్నామన్నారు. కేసీఆర్ కుటుంబ దోపిడీ నుంచి రాష్ట్రా న్ని కాపాడి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నామని అన్నారు. కేసీఆర్ పాపాల వల్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు పారిపోతున్నారని అన్నారు. జూన్ 9వ తేదీ తర్వాత కేంద్రంలో ఇండియా కూటమి అధికా రాన్ని కైవసం చేసుకుం టుందని అన్నా రు. ఆ రోజే ఢిల్లీ రాం లీలా మైదానంలో ఇండియా కూట మి ప్రమాణ స్వీకారం ఉంటుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఎన్నికల కోడ్‌లో కొత్త పథకాలను అమ లు చేయ డానికి అవకాశం లేకుండా పోయిందని అన్నారు.

బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే...

ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని పథకాలను రాష్ట్రంలో అమలు చేసేలా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అన్ని సమస్యలు ఉన్నాయని నీళ్లు ఎత్తిపోయడం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. వేసవిలో నీటి సమస్యలు రాకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కట నేని. ఈ రెండు పార్టీలు లోక్‌సభ ఎన్ని కల్లో కుట్రకు తెరదీశాయని అన్నారు. చనిపోయిన రైతుల వివరాలు ఇచ్చేం దుకు కేసీఆర్‌కు 48 గంటల సమయం ఇస్తున్నానని అలోగా ఆ వివరాలు ఇస్తే ఎన్నికల కోడ్ ముగియగానే రైతు కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తానని సీఎం హామీ ఇచ్చారు.

## సినీ ఇండస్ట్రీలో మరో విషాదం..

### ప్రముఖ మాటల రచయిత శ్రీరామకృష్ణ కన్నుమూత..



**తమిళనాడు:** తెలుగు, తమిళ్ సినీ పరి శ్రమలో విషాదం చోటు చేసుకుంది. ప్రముఖ మాటల రచయిత శ్రీరామకృష్ణ కన్నుమూశారు..గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న ఆయన చెన్నై లోని ఓ దవాఖానలో సోమవారం రాత్రి తుది శ్వాస విడిచారు.ఆయన మొత్తం 300 కు పైగా సినిమాలకు అనువాద రచయితగా పని చేసారు. వాటిల్లో ముంబై, జెంటిల్మెన్, చంద్రముఖి వంటి హిట్ సినిమాలు ఉన్నాయి.వయో సంబంధిత సమస్య లతో సినీ పరిశ్రమకు దూరంగా ఉంటున్న ఆయన చివరిసారిగా రజనీ కాంత్ నటించిన దర్బార్ సినిమా కు డైలాగ్స్ రాశారు.రామకృష్ణ మృతి పట్ల సింగర్ మనో తో పాటు పలువురు సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు..

## రూ. 90 నాణెంను విడుదల చేసిన ఆర్బీఐ..




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 90వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక రూ. 90 నాణెం తయారు చేసింది. సోమవారం జరిగిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ ప్రత్యేక నాణేన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ తదితరులు పాల్గొన్నారు.
ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆవిష్కరించిన రూ. 90 నాణెం 99.99 శాతం స్వచ్ఛమైన వెండితో తయారు చేశారు. ఈ నాణెం బరువు 40 గ్రాములు..
రూ. 90 నాణెం ప్రత్యేకతలు ఏమిటి.?
స్వచ్ఛమైన వెండితో తయారు చేసిన ఈ 40 గ్రాముల నాణెం రూ. 90 ముఖ విలువతో RBI చిహ్నంగా ఉంటుంది. లోగో కింద RBI@90 అని రాసి ఉంది. అశోక స్తంభానికి నాలుగు సింహాల చిహ్నం ఉంది. దాని కింద దేవనాగరి లిపిలో సత్యమేవ జయతే అని రాసి ఉంది. ఈ రూ. 90 నాణెం ఒక ప్రత్యేక రోజు జ్ఞాపకార్థం ముద్రించ బడింది. ఇది ప్రజల వినియోగానికి అందుబాటులో ఉండే అవకాశం లేదు.

ఆర్బీఐ పుట్టిన చరిత్ర..
రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 1 ఏప్రిల్ 1935న అమలు లోకి వచ్చింది. బ్రిటిష్ హయాంలో హిల్టన్ యంగ్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా ఆర్‌బీఐ ఏర్పాటైంది. ఆర్థిక స్థిరత్వానికి అవసరమైన రిజర్వ్ ఫండ్ ఏర్పాటు, బ్యాంకు నోట్లు, నాణేలు మొదలైన వాటికి రిజర్వ్ బ్యాంక్ బాధ్యత వహిస్తుంది. ఏ దేశానికైనా రిజర్వ్ బ్యాంక్ కేంద్ర బ్యాంకు. అమెరికాలో ఫెడరల్ రిజర్వ్ లాగా భారత్‌కు ఆర్‌బీఐ ఉంది. భారత దేశంలో ఆర్బీఐ అనేక సంస్థాగత అభివృద్ధిని చేసింది. యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా, IDBI, NABARD, DFHI మొదలైన సంస్థలు స్థాపన జరిగింది..

## సీఎస్ శాంతి కుమారికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వినతిపత్రం



**హైదరాబాద్ :** ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, పలువురు నాయకులు వినతిపత్రం అందించారు. అన్ని పంటలను రూ. 500 బోనస్‌తో కొనుగోలు చేయాలని సీఎస్‌కు బీఆర్ఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. పంట నష్టపోయిన రైతులకు రూ. 25 వేలు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.సీఎస్‌ను కలిసిన వారిలో జగదీశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, గంగుల కమలాకర్, వివేకానంద గౌడ్, బాల్క సుమన్, సత్తయవతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, దండే విఠల్‌తో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

## 17 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్



లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్ మరో 17 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఏపీ నుంచి ఐదు స్థానాలు, బిహార్‌లో మూడు, ఒడిశాలో ఎనిమిది స్థానాలు, పశ్చిమ బెంగాల్‌లో ఒక స్థానానికి అభ్యర్థులను ఎంపిక చేసింది. ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల కడప లోక్‌సభ స్థానం నుంచి బరిలోకి దిగనున్నారు. కాకినాడ నుంచి ఎంఎం పల్లంరాజు, రాజమండ్రి నుంచి గిడుగు రుద్రరాజు, బాపట్ల (ఎస్సీ) జేడీ సలీం, కర్నూల్ రాంపుల్లయ్య యాదవ్ పోటీ చేయనున్నారు. బిహార్‌లోని కిషన్‌గంజ్ నుంచి మహ్మద్ జావేద్, కతిహార్ నుంచి తాఖీద్ అన్వర్, భాగల్పూర్ అజీత్ శర్మకు టికెట్లు కేటాయించింది. ఒడిశాలోని భార్గర్ నుంచి సంజయ్ బోయి, సుందర్‌గఢ్ జనార్దన్ దేహూరి, బోలంగిర్ మనోజ్ మిశ్రా, కలహండి ద్రౌపది మాఝీ, నబరంగ్‌పూర్ భుజ్‌బల్ మాఝీ, కంధమల్ అమీర్ చాంద్ నాయక్, బెర్హంపూర్ రష్మీ రంజన్ పట్నాయక్‌కు కేటాయించగా.. బెంగాల్‌లోని డార్జిలింగ్ సీటును మానుషి తమంగ్‌ను కేటాయిస్తూ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేకే వేణుగోపాల్ జాబితాను విడుదల చేశారు. ఇక నిన్న తెలంగాణలోని వరంగల్, మహారాష్ట్రలోని అకోలా నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే.



## కల్యాణి వచ్చా వచ్చా..

టాలీవుడ్ రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్' పరశు రామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో విజయ్‌కు జోడీగా మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ అయిన పాటలు, ట్రైలర్స్ విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఏప్రిల్ 5న తెలుగు, తమిళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ప్రొమోషన్స్‌ను షురూ చేసింది. ప్రొమోషన్స్‌లో భాగంగా విజయ్ దేవరకొండ మృణాల్ ఠాకూర్ ఫ్యామిలీ స్టార్ చిత్రంలోని పాపులర్ సాంగ్ 'కల్యాణి వచ్చా వచ్చా..'కి అదిరిపోయే స్టెప్పులతో ఆకట్టుకున్నారు